ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone. Editorial—72127
Office—Three Lines—72126
Regd. H. 309
ఉదయం *
Largest Circulated Telugu Daily Published From The Capital

ఆహ్లాదకరమైన పదార్థాలతో
పండుగ పార్టీలు చేసుకొనుటకు విచ్చేయండి
KARACHI BAKERY
మోజంజాహీమార్కెట్, సికింద్రాబాద్ బ్యాంక్ ఎదుట,
హైదరాబాద్, ఫోన్ 48502
(Khan & Sons)

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి



సూయింగ్ మెషిన్లు అన్నింటిలోకి శ్రేష్ఠమైనవి
యెల్డర్
రిజిస్టర్డ్
సూయింగ్ మెషిన్
BEST IN ALL SEWING MACHINES
సంప్రదించండి ఆంధ్ర సూయింగ్ మెషిన్ కంపెనీ
న్యూ బ్రిడ్జి లోపల, హైదరాబాద్ ఫోన్ 44728

సంపుటి : 13 సంచిక 291 * సికిందరాబాద్ 14—8—1973 మంగళవారం * 6 పేజీలు : 14 పైసలు

దేశ సమస్యల పరిష్కారానికి ఆత్మ స్థైర్యంతో సమైక్య కృషి

స్వాతంత్ర్య యోధుల సదస్సులో ప్రసంగిస్తూ ప్రధాని ఉద్బోధ

న్యూఢిల్లీ ఆగస్టు 13 (పిటిఐ) దేశం ఎదుర్కొంటున్న జటిల సమస్యలనుచూసి నిరాశ చెందకుండా ప్రజలు ఏకంగా నిలిచి అన్ని ఇబ్బందులనూ అధిగమించడానికి కృతనిశ్చయంతో పూనుకోవాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు ఉద్బోధించారు.

స్వాతంత్ర్య సమరయోధుల అఖిల భారత సదస్సులో ప్రసంగిస్తూ దేశనాయకులు గాంధీజీ జవాహర్ లాల్ నెహ్రూ, సర్దార్ పటేల్ నేతాజీసుభాష్‌చంద్రబోస్ మొదలైనవారు ఎవరికివారు విభిన్న దృక్పథాలు కలిగి ఉన్నప్పటికీ స్వాతంత్ర్య సముపార్జన ఏకైక లక్ష్యంగా పెట్టుకొని పోరాడారని మనం కలలుగంటున్న భారతదేశాన్ని నిర్మించుకోవడానికి అటువంటి దృక్పథమే కావాలని ఆమె అన్నారు.

మతోన్మాదం మతతత్వం మళ్ళీ తలెత్తుతున్నాయని వీటిని అంతమొందిస్తే తప్ప మనం కోరుకొంటున్నటువంటి సమాజ వ్యవస్థ ఏర్పడదని కూడా ప్రధానిఅన్నారు

ఇబ్బందులను అధిగమించి కొత్త సమస్యలను ఎదుర్కొనడానికి కావలసిన ఆత్మస్థైర్యాన్ని ప్రజలకు కల్పించడానికి స్వాతంత్ర్యోద్యమ కాలపు పూనుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు

స్వాతంత్ర్యయోధులకు సహాయం చేయడానికి ఉద్దేశించి పథకాన్ని గురించి వస్తావినూ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనవారు సహాయపథకంవల్ల లాభం పొందకుండా మానాలని, అర్హులైన వారికి అన్యా

(మిగతా 2 వ పేజీలో)

గోవా ముఖ్యమంత్రిగా శశికళ కాకోడ్కర్

పణజీ, ఆగస్టు 13 (యుఎన్ఐ) గోవాడయ్యూ డామన్ ముఖ్యమంత్రిగా శ్రీమతి శశికళ కాకోడ్కర్ నేడు పదవీ స్వీకారం చేశారు

శ్రీమతి శశికళ స్వర్గీయ బాందోడ్కర్ కుమార్తె బాందోడ్కర్ మంత్రివర్గంలో ఆమె విద్యాశాఖసహాయమంత్రిగాఉన్నారు బాందోడర్ మంత్రివర్గంలోనిపదిహేనుగురూ పదవీ స్వీకారం చేశారు.

గుంటూరు ఆసుపత్రిలో పసిబిడ్డమాయం

గుంటూరు, ఆగస్టు 13 (పిటిఐ)

గుంటూరులోని కుర్టార్ ఆసుపత్రిలో ఎనిమిదిరోజుల పసికందును ఎవరో అపహరించుకుపోయారు

నిద్రపుచ్చండి లేదిమూసేసరికిల్లా అపస్మిద్ధ కనిపించక పోవడంతో తల్లి హృదయం తల్లడిల్లిపోయింది. ఆ తల్లి పేరు పాలప శ్రీ వారాయణమ్మ అనీ, ఈ నెల 10వ తేదీ రాత్రి ఆ సంఘటన జరిగిందనీ పోలీసులకు ఆసుపత్రి సూపరింటెండెంట్ ఫిర్యాదు చేశారు.

ఈ నెల 10వ తేదీ రాత్రి తల్లివద్ద లేదు చూసేసరికిల్లా పక్కనే ఉండవలసిన నిద్ర కనిపించలేదు ఆ సంఘటనపై పోలీసులు దర్యాప్తు పారంభించారు పసికందు అచూకీకి పోలీస్ జాగిలాలను ఉపయోగిస్తున్నారు.

పాకిస్తాన్‌లో నూతన రాజ్యాంగం అమలు

ఇలాహీ, భుట్టోలకు రాష్ట్రపతి, ప్రధాని అభినందన సందేశాలు

న్యూఢిల్లీ ఆగస్టు 13 యు ఎన్ ఐ

ఇరవైసంవత్సరాల రాజకీయ కల్లోల పూరిత చరితతో పాకిస్తాన్ నేటి అర్ధరాత్రి నుండి కొత్త రాజ్యాంగ-ద్వారా పారమెంటరీ ప్రజాస్వామిక ప్రభుత్వపాలనకిందకు వచ్చింది

వరదలవల్ల పాక్ ప్రజలు భీతావహాలు పుతున్న తరుణంలో నేషనల్ అసెంబ్లీలో రాజ్యాంగం ఆమోదించిన అనంతరం చౌదరి ఫజల్ ఇలాహి అధ్యక్షుడుగాను జుల్ఫికర్ అలీ భుట్టో ప్రధానిగాను పమాణస్వీకారం చేశారు మొదటిపారిగా పాకిస్తాన్‌లో ఎగువ సభ ఏర్పడింది

ఇస్లామ్ అధికార మతమైనప్పటికీ పౌరులకు కొత్త రాజ్యాంగంద్వారా మత స్వాతంత్ర్యం ఉంటుంది

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి పాక్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైనందుకు చౌదరీ ఇలాహీ అభినందిస్తూ ఇక ఉభయదేశాలు ప్రజల సంక్షేమాభివృద్ధికి తమశక్తిని వినియోగించగలవని తమ ఆశాభావాన్ని ప్రకటించారు

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ జుల్ఫికార్ అలీ భుట్టో ప్రధానిగా ఎన్నికైన సందర్భంగా అభినందన సందేశం పంపుతూ భారత-పాక్ ఉమ్మడి సమస్యలు సుహృద్భావంతో పరస్పర చర్చల ద్వారా పరిష్కారం కాగలవన్న ఆశాభావం ప్రకటించారు

శ్రీ అజీజ్ అహమద్ నాయకత్వంలో పాక్ ప్రతినిధివర్గం ఢిల్లీలో చర్చలకు రానున్న సందర్భంగా రాష్ట్రపతి ప్రధాని అభినందన సందేశాలకు ప్రాధాన్యతనిచ్చారని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు

లోకో సిబ్బంది పని గంటల తగ్గింపునకు ప్రభుత్వ నిర్ణయం

రైల్వే మంత్రి ఎల్.ఎన్. మిశ్రా ప్రకటన

న్యూఢిల్లీ ఆగస్టు 13 (యుఎన్ఐ) (పిటిఐ)

లోకోసిబ్బంది డ్యూటీ సమయాన్ని ప్రస్తుతం 14 గంటలనుండి 10 గంటలకు తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు రైల్వేమంత్రి శ్రీ ఎల్.ఎన్. మిశ్రా నేడు లోక్‌సభలో ప్రకటించారు.

రైల్వేమంత్రి తిరుచూరాలలోగానియమించే ఒక సంఘం పై అంశాన్ని అమలుజరిపే విషయాన్ని చర్చించి తుదిరూపంఇస్తుంది

లోకోసిబ్బంది తమ సమ్మెనువిరమించిన దృష్ట్యా ప్రభుత్వం అరిస్టుచేసిన సిబ్బందిని సందర్శనీ విడుదల చేయాలని దౌర్జన్యం విధ్వంసకాండకు సంబంధించినవి మినహా మిగతా కేసులన్నింటినీ ఉపసంహరించాలని నిర్ణయించినట్లు అయన వెల్లడించారు

రైల్వేసిబ్బందితో సుహృద్భావ వాతావరణం సృష్టించేందుకు ప్రభుత్వం లోకోసిబ్బందితో చర్చిస్తున్న ఒప్పందం ఎంతోదోహదకారిగాగలదని రైల్వేశాఖ సహాయ మంత్రి శ్రీ మహమ్మద్ అఫీజుల్ కేషి రాజ్యసభలో చెప్పారు

సమ్మె సాగించిన లోకోసిబ్బంది 24 గంటలలోగా పనిలో చేరకపోతే తొలగిస్తున్నట్టు అఖిలభారత లోకోసిబ్బంది సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం రత్నసభాపతి నేడు పత్రికావిలేకరులకు చెప్పారు

నేటికాలంలోడుయూమాన సమ్మె విరమించగానే డ్యూటీలో చేరవలసిందిగా కోరుతూ తమ యూనిట్లన్నిటికి 'కోడ్‌పదం'ద్వారా సందేశం పంపినట్లు అయన తెలిపారు

రైల్వేమంత్రితో చర్చలు జరుపుతున్న ఒప్పందంపట్ల కార్యాచరణ సంఘంలోని ఇతర సభ్యులు కూడా సంతృప్తిపడినట్లు అయన చెప్పారు

లోకో సిబ్బంది, రైల్వే మంత్రితో చర్చలు జరుపుతున్న ఒప్పందంపట్ల దక్షిణ రైల్వే సిబ్బంది సంఘం అధ్యక్షుడు శ్రీ కె అనందన్ నంబియార్ హర్షం ప్రకటించారు

షిఫ్టు పని గంటలను 14 నుండి 10కి తగ్గించడం లోకో సిబ్బందికి విజయమని అయన అన్నారు

అయితే షిఫ్టుకు 8 గంటల పనికి ప్రభుత్వం అంగీకరించి ఉంటే ఇంకా బాగుండేదని అయన అన్నారు.

అండమాన్ దీవులకు వెళ్ళిన కార్మికుల రిక్రూటింగు

లోక్‌సభలో సావధాన తీర్మానంపై మంత్రి రాజ్ బహాదుర్ ప్రకటన

న్యూఢిలీ ఆగస్టు 13 (పిటిఐ)

అండమాన్ దీవులలో హార్బర్ సౌకర్యాల అభివృద్ధి పథకం కింద కార్మికులను ఇటీవల రిక్రూటు చేయడంతో వారు రాలా ఇక్కట్ల పాలవుతున్నారని లోక్‌సభలో నేడు ప్రతిపక్ష సభ్యులుచేసిన ప్రకటనను రవాణా నౌకాయాన శాఖ మంత్రి శ్రీ రాజ్ బహాదుర్ ఖండించారు

శ్రీ ఎరా సెజియన్ మరికొందరు సభ్యులు ప్రవేశపెట్టిన సావధాన తీర్మానానికి సమాధానంగా మంత్రి ప్రకటన చేస్తూ రిక్రూటు చేసిన అయిన కార్మికులు భారతదేశం నుండి పోయిన వారేనని, వారిలో చాలామంది తమకు లభించిన నష్టపరిహారం ఇతర వేతనాలు తీసుకుని అండమాన్ దీవులనుండి ఇదివరకే ఐయలుదేరడమో లేదా ఐయలు దేరడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు కాని చాలా కొద్ది మంది మాత్రం-వారి సంఖ్య పదికి మించదు-పోర్ట్‌బ్లేర్‌లోను, మరో ప్రదేశంలోను నిరాహార దీక్ష సాగిస్తున్నారని, పరిస్థితి పశాంతంగానే ఉందని మంత్రి అన్నారు.

బాందోడ్కర్ భౌతికకాయానికి అంత్యక్రియలు

పానాజీ ఆగస్టు 13 యు ఎన్ ఐ

నిన్న రాత్రి గుండెపోటుతో మరణించిన గోవా ముఖ్యమంత్రి శ్రీ దయానంద్ బాందోడ్కర్ భౌతిక కాయానికి నేడు పభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరిగాయి

గోవా లెఫ్టినెంటు గవర్నరు శ్రీ ఎస్ కె పెనర్జీ మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి పి నాయక్ పభృతులు వేలాదిమంది అంత్యక్రియలకు హాజరైనారు

రాష్ట్రపతి శ్రీ వి వి గిరి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, ఆర్థికమంత్రి శ్రీ వై బి చవాన్ హోమ్‌శాఖ సహాయమంత్రి శ్రీ కె వి వంతీ ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ ఇందూభాయిదేశాయి ఒరిస్సా గవర్నరు శ్రీ బి జత్తి పంజాబ్ హర్యానా ముఖ్యమంత్రులు శ్రీ లాయిల్‌సింగ్ బన్సీలాల్ ఇతరులు పెక్కుమంది ప్రముఖులు గోవా విమోచనోద్యమ నాయకుడు శ్రీ బాందోడ్కర్‌కు జోహారులర్పించారు.

ధరల స్తంభనకై 15 మంది కాంగ్రెస్ ఎంపీల విజ్ఞప్తి

న్యూఢిలీ ఆగస్టు 13 (పిటిఐ)

గత ఏప్రిల్ 15వ తేదీనాటి స్థాయిలో ధరలను సంరక్షించేయాలని కాంగ్రెస్‌కు చెందిన 15మంది పార్లమెంటు సభ్యులు కోరారు

15మంది సభ్యులు కలసి "ధరల పెరుగుదల పతిఘటనోద్యమ సంఘాన్ని" ఏర్పాటు చేశారు ఆ సంఘానికి శ్రీ ఎ పి శర్మ నాయకుడు

ధరలను అదుపులో ఉంచడానికి "ధరల కమిషన్"ను నియమించాలని కూడా వారు నేడు జారీచేసిన పత్రికాప్రకటనలో కోరారు ఆ కమిషన్ నుండి మందుగా అనుమతి లేనిదే ఏ వసువుధరను పెంచడాన్ని నిషేధించాలని సూచించారు

ధరలు పెంచినవారికి కఠినశిక్ష విధించాలనీ, నిందితులు జామీనుపై విడుదలకు అవకాశం లేకుండా చేయాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు

నిత్యావసరవసువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నందుకు కొందరు కాంగ్రెస్ వాదులతో సహా కొన్ని వర్గాలవారు ప్రభుత్వాన్ని నిందిస్తున్నారు కాని అక్రమ నిల్వదారు బ్లాక్‌మార్కెట్ వరకులు, వరదలు అనావృష్టి వంటి ప్రకృతి విపరీతాలు కొన్ని పార్టీల ప్రోత్సాహంతో క్రమశిక్షణ లోపించడమే ధరల పెరుగుదలకు ముఖ్యకారణాలు

ధరల పెరుగుదలవల్ల దుర్బల వర్గాలవారు ముఖ్యంగా జీతాలపై ఆధారపడిన ఉద్యోగులు సన్నకారు వ్యవసాయదారులు, వ్యవసాయ కార్మికులు చెప్పలేనంత బాధపడుతున్నారనీ అందువల్ల పూర్వపు తేదీ స్థాయిలో ధరలను స్థంభింప చేయడం అత్యావశ్యకమని ఆ ప్రకటనలో వివరించారు

పధాని శ్రీమతి ఇందిరాగాంధీ నాయకత్వాన ధరల అదుపుదల సాధ్యమేనని వారు గృఢవిశ్వాసం వెలిబుచ్చారు

ధరల పెరుగుదల పతిఘటనోద్యమ సంఘాన్ని ఏర్పాటు చేసిన సభ్యులుపేర్లు శ్రీయుతులు ఎ పి శర్మ వి కృష్ణమూర్తి, పి పార్థసారథి, సంత్‌బక్స్‌సింగ్ సి ఎం స్టీఫెన్ చంద్రికా ప్రసాద్ బూటాసింగ్ హెచ్ పి శర్మ కిషన్‌మోదీ ఎం సి దాగా ఎన్ ఎన్ కెలార్ శ్రీనివాసరెడ్డి ఆర్ వి స్వామినాథన్ డి డి దేశాయ్ డి పి జడేజా.

వారం రోజులలో 3 లక్షల రూపాయల ధాన్యం స్వాధీనం

11 మంది అరెసు

హైదరాబాద్ ఆగస్టు 13 యు ఎన్ ఐ

రాష్ట్ర విజిలెన్స్ విభాగం వారు గత వారం జరిపిన పెక్కు దాడులలో మూడు లక్షల రూపాయలు విలువచేసే ఆహార ధాన్యాలు స్వాధీనం కావడమే కాకుండా 11 మంది అక్రమ నిల్వదారులు అరెస్టు అయినారు

తూర్పు గోదావరిజిల్లా, ఏలేశ్వరంలో జరిగినదాడి సందర్భంగా లక్షా 20 వేల రూపాయ విలువగల ఆహారధాన్యాలు నూనెలు పప్పుదినుసులను స్వాధీనం చేసుకున్నట్టు విజిలెన్స్ విభాగం పతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు వీటిని అక్రమంగా నిల్వఉంచిన వ్యక్తిని అరెస్టు చేసి ఖమ్మడివిజియల్ కసడీలో ఉంచారు

నెల్లూరులోని రైస్ మిల్లుపై జరిగిన మరొక దాడిలో లక్షా 17 వేల రూపాయల విలువగల వరి బియ్యం, జొన్నలుస్వాధీనమయ్యాయి మిల్లు యజమానులలో ఒకరిని అరెస్టు చేశారు

'పత్రికలపై పారిశ్రామిక సంస్థల ఆధిపత్యం తొలగింపు అవసరం'

కేంద్రమంత్రి గుజ్రాల్ ప్రకటన

న్యూఢిల్లీ ఆగస్టు 13 (పి టి.ఐ)

వారా పత్రికల యాజమాన్య విశేష దీకరణకు సంబంధించిన వివిధ ప్రతిపాదనలను న్యాయమంత్రిత్వశాఖ, గతంలో బ్యాంకుల జాతీయకరణ మ్యూస్ పిటిషన్ కేసులో ఉభయపక్షాలు పీంకోర్టుఇచ్చిన తీర్పును దృష్టిలో ఉంచుకుని పరిశీలిస్తున్నది

వారాప తరల యాజమాన్యం పెరాం గెస్ పారిమెంటరీపార్టీ కార్యవర్గంలో జరిగిన చర్చకు సమాధానమిస్తూ కేంద్ర సమాచార శాఖ సహాయమంత్రి శ్రీ ఐ కె గుజ్రాల్ నేడీ విషయం వెల్లడించారు

ఈ పరిశీలన ఈ నెలాఖరుకు పూర్తవుతుందని న్యాయమంత్రిత్వశాఖ తమకు లిఖితపూర్వకంగా తెలియజేసినదని అయన చెప్పారు

అ తరువాత రెండు మంత్రిత్వశాఖలు చర్చలుజరిపి నిర్దిష్టమైన ప్రతిపాదనలను రూపొందించి వారాప తరలను పారిశ్రామిక సంస్థల ఆధిపత్యంనుండి తప్పించడం అవసరమని అయన చెప్పారు

పతికా స్వాతంత్ర్యాన్ని మరింత సమర్థవంతంచేసేందుకు వారాప్రతికల యాజమాన్య విశేష దీకరణ ఎంతవరకు సాధ్యమవుతుందో పరిశీలించడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నదని అయన అన్నారు

జమ్ముకాశ్మీర్, యు. పి. వరదల్లో మృతుల సంఖ్య 106కు పెరుగుదల

న్యూఢిల్లీ, ఆగస్టు 13 యు ఎన్ ఐ. పి టి ఐ)

ఉత్తరప్రదేశ్ జమ్ముకాశ్మీర్ వరదలలో మృతిచెందినవారి సంఖ్య 106కు పెరిగింది

జమ్ముకాశ్మీర్‌లో వరదలవల్ల సుమారు 9 లక్షల మంది పజలకు నష్టం వాటిల్లింది ఈ రాష్ట్రంలో వరదలవల్ల 38 మంది మృతి చెందారు

రాష్ట్రంలో వరదలవల్ల 7 766 గృహాలకు 40 వేల హెక్టారులోని పంటకు నష్టం వాటిల్లినట్లు జమ్ము కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ మీర్ ఖాసిమ్ చెప్పారు

బీహార్‌లో అనేకనదులు పమాదస్థాయిని దాటి పవహిస్తున్నాయి

ఉత్తర ప్రదేశ్‌లో దాదాపు అన్ని నదులలో పవాహం పెరుగుతున్నది వసుతః వరదలవల్ల ఉత్తర్ప్రదేశ్‌లో తొమ్మిదిమంది మృతిచెందారు ఈ వరదలవల్ల సుమారు నష్టం 18 కోటి రూపాయలు ఉంటుందని అ రాష్ట్ర పతినిధి ఒకరు చెప్పారు మొత్తం 9 47 గ్రామాలలోని 35 లక్షల మంది పజలు వరదబారిన గురైనారు మొత్తంమీద 4 గృహాలకు నష్టం వాటిల్లింది

బైగాలేడాష్‌కు పడిన గండ్లను పూడ్చడానికి కట్టలను సైనిక సిబ్బంది ఇంజినీరు అహర్నిశలు పనిచేసి పూర్తిచేశారు

పంజాబ్‌లోరావి టయాస్ సట్లెజ్ నదులలో వరదలవల్ల సుమారు 6 వేల గ్రామాలకు నష్టం వాటిల్లింది

పంజాబ్‌లో చిక్కుపడిపోయిన పరోపూర్ జలంధర్ జిల్లాలోని 20 గ్రామాల పజల పరిస్థితి దయనీయంగా ఉన్నట్టు తెలిసింది అయితే మొత్తం మీద పరిస్థితి మరుగవుతున్నట్టు తెలిసింది

జమ్ములో వరదలవల్ల సుమారు 80 లక్షల రూపాయల విలువగల పంట నీటిపాలయింది పాకిస్తాన్‌లోనికి కొట్టుకుపోయిన అనేకమంది వరదకు తెగిన లక్ష కలప చెక్కలు దుగ్గల కొట్టుకు పోయాయని ఐరిక పనిల పతినిధి ఒకరుచెప్పారు

జమ్ము కాశ్మీర్‌లో వరదబాధితుల సహాయార్థం పధానమంత్రి తన నిధినుండి లక్ష రూపాయలు మంజూరు చేసినట్లు ముఖ్యమంత్రి శ్రీ కాసిమ్ చెప్పారు

అస్సాంలో వరదల పరిస్థితి మొత్తం మీద మెరుగవుతున్నట్లు తెలిసింది

బంగ్లాదేశ్

బంగ్లాదేశ్‌లోని భారీవర్షాలవల్ల ఎనిమిది జిల్లాలలో వరదల పరిస్థితి మరింత విషమించినట్లు తెలిసింది ఈ వరదలలో నలుగురు మృతిచెందారు

పాకిస్తాన్

పాకిస్తాన్‌లో గత కొద్ది సంవత్సరాలలో కనివిని ఎరుగని రీతిలో వరదల సంభవించాయి నాలుగు పధాన నదులు కూడా ఉప్పొంగి పవహించి వరదలకు గురవుతాయి వీటిలో పవాహ ఇంకా పెరుగుతోంది

పళ్ళమ పంజాబ్ రాష్ట్రంలోని చాలా పాంతాలు జలమయమైనాయి వరదలలో మృతులు సంఖ్య కొన్ని వందల వరకు ఉండవచ్చునని పాక్ పతికలు పేర్కొన్నాయి

'కరువు వరదలకుగురైన రాష్ట్రాలకు కేంద్రం నుండి ప్రత్యేక నిధుల అవసరం'

లోక్‌సభలో పలువురు సభ్యుల సూచన

న్యూఢిలి, ఆగస్టు 13 యు ఎన్ ఐ

1973-74వ సంవత్సరానికి 113 కోటి రూపాయల అనుబంధ పద్దులను లోక్‌సభ నేడు ఆమోదించింది

వరుగల కరువు అధ్యాప్తికి గురయ్యే పద్దులపై కేంద్ర ప్రభుత్వం పశ్చాత్తాపపడేలా చేయాలని పతిపక్షసభ్యులు కాంగ్రెస్ సభ్యులు కూడా పభుత్వాన్ని కోరారు.

అనుబంధ పద్దులపై చర్చ సందర్భంలో వారు పై విధంగా కోరారు

సామాన్య పజల ఉత్పన్నమైన పరిస్థితిని దుర్వినియోగపడ కోసం పస్తుత కేటాయించిన 100కోటి లాలాదిని మార్కెటింగ్ సబ్సిడీ శ్రీ డి దేవ్ అన్నారు

పంజాబ్ లోటుబడ్జెటు ఉండే మిగతా రాష్ట్రాలకు కేంద్ర ఉదారంగా నిధులు మంజూరుచేయాలని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ పి కె నాయక్ అన్నారు

యుపి వంటి వరదబాధిత రాష్ట్రాలకు పత్యేకనిధులు కావలసిన కేటాయించిన సభ్యుడు శ్రీ ఎస్ ఎం బెనర్జీ అన్నారు

చాలకు అధికారాలు ఉపమంత్రి శ్రీమతి సుశీల రోహతగి సమాధానమిస్తూ సహాయపడాలంటే కొన్ని రాష్ట్రాలకు కేంద్రం ఇతర రాష్ట్రాలకన్నా ఎక్కువ నిధులు సున్నదిన్న ఆరోపణలను ఖండించారు

తగు కారణాలు ఉంటే తప్ప పత్రికల ధరలు పెంచనిచ్చేది లేదు

లోక్‌సభలో మంత్రి గుజ్రాల్ ప్రకటన

న్యూఢిలి ఆగస్టు 13 యు ఎన్ ఐ

వార్తా పత్రికల ధరలు పెంచేందుకు సమంజసమేనని పభుత్వానికి పూర్తిగా నమ్మకం కలిగితేతప్ప ఆ ధరలు పెంచేందుకు అనుమతి-లేదు లేదని సమాచార పసార శాఖ మంత్రి ఐ కె గుజ్రాల్ నేడు లోక్‌సభలో హామీ ఇచ్చారు

పభుత్వ అధ్యర్థయిజేషన్లకు సంబంధించినంత వరకు చిన్న వార్తా పత్రికలకు ఎటి నష్టం లేకుండా చూస్తామని అయన హామీ ఇచ్చారు

వివిధ వార్తాపత్రికల ఆర్థిక పరిస్థితి సంబంధించిన వివరాలు పరిశీలిస్తామని అందిస్తామని అయన చెప్పారు

పాట్నా యూనివర్సిటీ అధ్యాపకురాలి అంతర్ధానంపై ఏడాది తర్వాత దర్యాప్తు పునః ప్రారంభం

పాట్నా, ఆగస్టు 13 (పిటిఐ)

గత మార్చి 26వ తేదీన అంతర్ధానమైన తిర్హుట్ డివిజన్ మాజీ కమివనర్ శ్రీ ఎన్ నాగమణి భార్య శ్రీమతి రాజేశ్వరీ నాగమణి మృతదేహాన్ని ఐదునెలల అనంతరం కనిపెట్టడంతో ఏడాదినుండి జాడతెలియని పాట్నా యూనివర్సిటీ అధ్యాపకురాలు డాక్టర్ నిర్మల ఛటర్జీ అంతర్ధానంపై సి ఐ డి ఉన్నతాధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నటు తెలుస్తున్నది

పాట్నా యూనివర్సిటీ జంతుశాస్త్ర విభాగంలో సీనియర్ టీచరుగా పని చేసుండిన డాక్టర్ నిర్మల ఛటర్జీ యసు 45 సంవత్సరాల 1972 జూలై 16వ తేదీ నుండి జాడతెలియకుండా పోయారు పాట్నా నగరం నడిబొడ్డులో నివసిస్తున్న డాక్టర్ నిర్మల ఛటర్జీ ఆత్మహత్య చేసుకొని ఉండాలనీ లేదా ఆమెను ఎవరైనా హత్యచేసి ఉండవచ్చునని తొలిరోజులలో వదంతులు బాగా పచారమైనాయి

జంతుశాస్త్ర విభాగం మరో అధ్యాపకురాలు శ్రీమతి సమాగుప్త డాక్టర్ నిర్మల ఛటర్జీ ఒకే గృహంలో కలసి నివసిస్తారు తన సహచరురాలు జాడతెలియడం లేదని ఉమాగుప్త పోలీసులకు ఫిర్యాదు చేశారు

మొదట నత్రుగా పనిచేసిన నిర్మల ఛటర్జీ మెట్రిక్యులేషన్ నుండి వరుసగా పరీక్షలు పాస్తూ 1966లో ఎం. ఎస్ సి పట్టాపొందారు అ తర్వాత డాక్టరేట్ కూడా తీసుకున్నారు

సర్వీసు నుండి సస్పెండ్ అయిన తిర్హుట్ డివిజన్ కమివనర్ శ్రీ నాగమణి భార్య మృతదేహాన్ని పోలీసులవద్ద ఉన్న ఫోటో ఆధారంగా గురుపట్టారు శ్రీమతి రాజేశ్వరీ నాగమణి శవం గురించినకు రిందు వారాల పూర్వం బీహార్ విధాన పరిషత్‌లో ఒక సభ్యుడు డాక్టర్ నిర్మల ఛటర్జీ అంతర్ధాన- కేసును పోలీసులుఅంచనా వేశారని ఆరోపిస్తూ సి ఐ డి ఉన్నతాధికారులు తిరిగి దర్యాప్తు సాగిస్తారని కోరారు తర్వాత కొద్దిరోజులకు విధాన సభలో కూడా జనసంఘ్ సభ్యుడొకరు డాక్టర్ నిర్మల ఛటర్జీ అంతర్ధానంపై ఉన్నత స్థాయి దర్యాప్తు అవసరమని సూచించారు

ఉభయసభలలో ఈ విషయం పసావనకు రావడంతో డాక్టర్ నిర్మల ఛటర్జీజాడ తెలియకపోవడానికి పభుత్వం 10 వేల రూపాయల బహుమతి ఇస్తుందని పకటించడానికి ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్‌గఫూర్ అంగీకరించినట్టు తెలుస్తున్నారు బహుమతి గురించి పభుత్వ పకటన ఇ.కా విలువడలేదు కాని సి ఐ డి ఉన్నతాధికారులు దర్యాప్తు పారంభించారు

బ్లాక్ మార్కెటీర్లపై కఠినచర్యలకై కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ విజ్ఞప్తి

న్యూఢిలి ఆగస్టు 18 యు ఎన్ ఐ

ధరల పెరుగుదలను అదుపులోకి తేవడానికి ముఖ్యంగా అక్రమ నిల్వదారులు బ్లాక్ మార్కెటీర్ పై వెంటనే కఠిన చర్యలు గైకొనాలని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం నేడిక్కడ పభుత్వాన్ని అభ్యర్థించినది

ధరల పెరుగుదల పట్ల తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తూ పజలకు అహార ధాన్యాలు తదితర నిత్యావసర వసువులు సరఫరాలో ఎట్టి అంతరాయ కలగకుండా చూడడానికి అక్రమ నిల్వల స్వాధీనానికి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం కోరింది

భారత రక్షణ నిబంధనలను ఉపయోగించవలసిన తరుణం ఆసన్నమైనదని కార్యవర్గం అభిపాయపడినది

ఈ విషయంలో రాష్ట్ర పభుత్వాలకు తగు ఆదేశాలు పంపాలని కార్యవర్గం కేంద్ర పభుత్వాన్ని కోరినది

పభుత్వరంగంలో మరి ఐదు ఎరువుల ఫ్యాక్టరీల స్థాపనకు నిర్ణయం

న్యూఢిలి ఆగస్టు 18 పి టి ఐ

ఐదవ పణాళిక కాలంలో పభుత్వ రంగంలో ఐదు ఎరువుల ఫ్యాక్టరీలస్థాపనకు పభుత్వం సూత్రపాయంగా ఆమోదించినది

వెనిలియమ్, రసాయనాలశాఖ ఉపమంత్రి శ్రీ దలీప్‌సింగ్ నేడు రాజ్యసభలో పై వివరాన్ని పకటిస్తూ ఐదు ఫ్యాక్టరీలను నెలకొల్పే పదేశాలను పేర్కొన్నారు అవి ఇతర పదేశాలలో మధ్యపంజాబ్‌లోని భటిండా హర్యానాలోని పానిపట్టు ఒరిస్సా లోని పారాదీప్, మహారాష్ట్రలోని ట్రాంబే

సభలో కూడా జనసంఘ్ సభ్యుడొకరు డాక్టర్ నిర్మల ఛటర్జీ అంతర్ధానంపై ఉన్నత స్థాయి దర్యాప్తు అవసరమని సూచించారు

ఉభయసభలలో ఈ విషయం పసావనకు రావడంతో డాక్టర్ నిర్మల ఛటర్జీజాడ తెలియకపోవడానికి పభుత్వం 10 వేల రూపాయల బహుమతి ఇస్తుందని పకటించడానికి ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్‌గఫూర్ అంగీకరించినట్టు తెలుస్తున్నారు బహుమతి గురించి పభుత్వ పకటన ఇ.కా విలువడలేదు కాని సి ఐ డి ఉన్నతాధికారులు దర్యాప్తు పారంభించారు

పంచాంగం

మంగళవారం ఆగస్టు 14

స్వ స్తి శ్రీ చాంద్రమాన విశ్వావసు సంవత్సర శ్రావణ పూర్ణిమ ఉదయం గం. 7-47 నిం॥ వరకు తదుపరి కృష్ణ పాడ్యమి ధనిష్ఠ రాత్రి గం 1-02 నిం॥ వరకు తర్వాత శతభిషం వర్జ్యం లేదు

ఉదయము ప్రయాణములూ, ఉద్యోగ ప్రయత్నములూ, స్త్రీకుశలేషణలూ శ్రీదారంగ సంబంధ విషయములూ, గృహవసతియందు మార్పులూ. వ్యాపార సంబంధ విషయములూ శుభము

మధ్యాహ్న పాయం సమయములు వ్యాపారపు ఒప్పందములూ, గృహములు భూముల కొనుగోలు చేయుటకూ, ప్రయాణములూ, ఉద్యోగ ప్రయత్నములూ స్త్రీకుశలేషణలూ బహిరంగ సభలూ శుభము

వ్యాపారరంగం:- వెండి బంగారములు స్థాతువు, క్షీరధర హెచ్చుతు. నూనెలు నూనె గింజలు ప్రతి, ఆవనూర యథాతథముగా నుండును

ఆంధ్రభూమి

మంగళవారం, ఆగస్టు 14 1973

ప్రపంచానికే గోధుమ కరువు

విదేశాలనుండి దిగుమతి చేసుకొంటున్న గోధుమ మొత్తాల గురించి వివరాలు చెప్పడానికి కేంద్ర వ్యవసాయశాఖ స్టేటు మంత్రి శ్రీ ఎ. పి షిండేగారు నిన్న లోక్‌సభలో నిరాకరించారు టన్నుల్లో వదిహేను డాలర్ల లెక్కన సలబై లక్షల గోధుమ దిగుమతులకు ప్రభుత్వం యత్నిస్తున్నట్లు దానికయ్యే ఖర్చు 560 కోట్ల రూపాయలంటూ ఒక పత్రికలో వెలువడిన వార్తను సభ్యుడు శ్రీ మధు దండవతేగారు మంత్రి దృష్టికి తీసుకురాగా ఆ వార్తకు ఆధారమేమిటో తనకు తెలియదని శ్రీ షిండే అన్నారు. అంతర్జాతీయ రంగంలో గోధుమలకు గిరాకీ ఇదివరకెన్నడూ లేనంతగా పెరిగి అనుదినం ఖరీదులు హెచ్చుతున్న సమయంలో మనం మన ప్రయత్నాల వివరాలు వెల్లడిస్తే దాని ప్రభావం అంతర్జాతీయ రంగంపైపడి ఖరీదు ఇంకా పెరగవచ్చునన్నారు. మంత్రి చెప్పినది ఒక విధంగా నిజమే మన ప్రభుత్వం జాతీయ పరిస్థితులు విషమించే దాకా ఆపలించి నిద్రపోయి ఆఖరుక్షణంలో హడావిడిగా అంతర్జాతీయ మార్కెట్లో భారీగా గోధుమకొనుగోలు కోసం తంటాలు పడుతున్నారు. సరుకు విక్రయించే దేశాల వారు మన ఆరాటాన్ని చూసి మన ఇబ్బందిని అనరాగా తీసుకొని ధర మరింత పెంచేస్తారు. వాళ్లు అడిగిన ధర చెల్లించి తీరాలి. గత్యంతరంలేదు. అందుకు సిద్ధపడినా మన అవసరాలు తీరేటంత సరుకు దొరికే అవకాశం బొత్తిగాలేదు. గోధుమ వ్యాపారపు అంతర్జాతీయ కొన్పిల్‌వారి ప్రకటనల ప్రకారం పరిస్థితి చాలా ఇరకాటంగా ఉంది. ప్రపంచ మంతటికీ గోధుమ సరఫరాచేసే పెద్దషావుకారు అమెరికా. ఈ సంవత్సరం అక్కడ గోధుమ పంట బాగా తగ్గిపోయిందట. మంచు తుఫానులు వచ్చి పంటలు దెబ్బ తిన్నాయట. అది ఒక కారణం. రష్యాలో గోధుమకు ఏర్పడిన తీవ్రమైన కారణంవల్ల వాళ్లు కూడా అమెరికానుండి భారీగా దిగుమతి చేసుకొంటున్నారు. చైనావాళ్ళు ఇప్పటికే అమెరికానుండి 40 లక్షల టన్నులు క్రయం చేసారు. అమెరికాలో నిల్వలు తరిగి పోవడానికి ఇది రెండవ కారణం.

క్రిందటి సంవత్సరం రష్యా వాళ్ళు అమెరికన్ మార్కెట్ల మీదపడి భారీగా గోధుమలు కొనుగోలుచేయడంవల్ల దాని ప్రభావం ప్రపంచ గోధుమ మార్కెట్టు మీద బాగాపడింది. ఈ సంవత్సరం కూడా రష్యాలో పంటల పరిస్థితి అనిశ్చితంగా ఉంది. కిందటి సంవత్సరంకంటే మెరుగేనట కాని కొరత మాత్రం తప్పదు. ఇటీవలనే శ్రీ బ్రెజ్నేవ్ యుక్రెయిన్ రాష్ట్రంలో ఒక సభలో మాట్లాడుతూ పంటల పరిస్థితి వెనుకటి కంటె బాగుపడిందన్నారు. అంతే గాని వివరాలు చెప్పలేదు అమెరికన్ భూస్వాములు తమ దృష్టినంతా రష్యా మీద కేంద్రీకరించారు గిరాకీ ఎక్కువగా ఉండిన మరింత ధర ఎక్కువగా పలుకుతుందని వాళ్ళ ఆశ. అందుచేత మిగులు గోధుమలు పూరిగా విక్రయించకుండా మూడో వంతు సరుకు ఇంకా పట్టుకొని కూర్చున్నారు. ఇప్పటికే ఇరవై మిలియన్ టన్నుల కొనుగోలుకు రష్యన్ ప్రభుత్వం అమెరికాతో కరారునామా వ్రాసుకున్నది రష్యాకు ఇంకా ఎక్కువ అవసరం పడుతుందేమోనని అమెరికన్ భూస్వాముల అంచనా ఈ విధంగా రష్యా చైనా దేశాల అవసరాలు తీర్చిన తరువాత మన అభ్యర్థన గురించి ఆలోచిస్తారు. మరీ అంతగా మనం ప్రాధేయపడితే విపరీతమైన ధర పెంచుకొని కొంత సరుకు ఇస్తారు. ఏది ఏమైనా నేటి తరుణంలో ఇదమిత్థంగా ఏదీ తేలదనిపిస్తుంది. ప్రపంచ మంతటిలోకి మహాబలిష్ఠమైన క్యాపిటలిస్టు రాజ్యం రెండు అగ్ర కమ్యూనిస్టు రాజ్యాల అవసరాలనుముందు తీర్చడానికి తహ తహ లాడు తున్నది. మోతుబరి రాజ్యాల దగ్గరికొచ్చేసరికి క్యాపిటలిజం కమ్యూనిజం అనే మాటలకు సిద్ధాంతాలకు అర్థాలుండవని పరస్పర ప్రయోజనాలే ముఖ్యమని చెప్పడానికి ఇంతకంటె రుజువు ఏం కావాలి? వాటి మధ్యవడి వర్ధమాన రాజ్యాలు నలిగిపోతాయి ఇండియావంటి వర్ధమానదేశానికి విదేశమారక ద్రవ్యము లేదు; తిండి గింజల కొనుగోలుకు రుణ సౌకర్యాలూ లేవు సంకట పరిస్థితి ఎదుర్కొంటున్న సందర్భంలో అగ్రరాజ్యాల భాయీ భాయీ స్నేహాలు ఎందుకూ కొరగాకుండా పోతున్నాయి మన పాలకులు ఇప్పటికైనా గుణపాఠం నేర్చుకొని "ఇజాల"కంటె నిజాలకు ఎక్కువ ప్రాముఖ్యమిస్తే బాగుండును. కాని గుణపాఠాలు నేర్చుకొని తదనుగుణంగా పాలసీలు సరిదిద్దుకొనే అలవాటు మన పాలక వర్గంలో లేదు

గోధుమకు ఇవాళ ప్రపంచ వ్యాప్తంగా కొరత ఏర్పడింది. గోధుమ భారీగా ప్రపంచాని కంతటికీ సరఫరాచేసే దేశాలలో అమెరికా మొదటిది కెనడా ఆస్ట్రేలియా, అర్జెంటీనా ఫ్రాన్సు దేశాలు ఆ తరువాత వరుసగా వస్తాయి. గోధుమతో పాటు మొత్తం గింజ ధాన్యాలన్నిటికీ ప్రపంచంలో ఉత్పత్తికంటే "డిమాండు" ఎనిమిదిశాతం పెరిగింది సంపన్న రాజ్యాలలో ఈ సంవత్సరం పంటలు విపరీతంగా వండినా అర్థికదేశాల అవసరాలు తీర్చగలిగే స్థాయిలో లేవు; ఇకముందు ఉండబోవు. ఎందువల్లనంటే వర్ధమానదేశాలలో జనాభా అంతూ పొంతూ లేకుండా పెరుగుతున్నది వీటన్నిటి దృష్ట్యా మన ప్రభుత్వానికి దీర్ఘకాలికమైన పాలసీ ఇప్పటికైనా ఉండాలికదా? సరిగా అదే కరువైనది మన పాలకులకు అయోమయం మినహా వేరే పాలసీ లేదు. ఆహారధాన్యాల టోకు వ్యాపారాన్ని స్వాధీనం చేసుకొన్నారు. గాని నిర్వందంగా "లెవీ" విధించడానికి మొహమాట పడుతున్నారు పార్టీలోని భారీ భూస్వాములకు లాభాలు తరిగిపోతాయి. కనుక లెవీ అక్షర లేదంటున్నారు విదేశాలనుండి భారీగా దిగుమతులు చేసుకొంటూ మార్కెట్లో ధరలు పడిపోయి రహస్య నిలువలన్నీ బాటంతటవే బయటకు వస్తాయని ప్రజలకు నచ్చచెపుతున్నారు. ఇంక డొంక తిరుగుడు పద్ధతి దేనికి? దానికి చెల్లించవలసిన మూల్యమెంత? ఇంతకూ విదేశాలవారిచ్చే గోధుమ మొత్తాలు ఇప్పటికి సరిగా తెలియడంలేదు అగ్రపెట్టుకోవడానికి, సాధించడానికి మధ్య అగాధం ఉంటుంది. సంపన్న రాజ్యాల వాళ్ళు చివరకు మోడి చేయి దూపిస్తే రెండిందికి చెడిన రేవడుల మవుతాము. లేదా వాళ్ళు అడిగినంత ధర చెల్లిస్తే దివాళా తీస్తాము పాలకులు ఇప్పటికైనా మేల్కొని వివేకవంతమైన ఆహార విధానాన్ని చేపట్టకపోతే మున్ముందు పరిస్థితులు మరింత విషమిస్తాయి.

రాష్ట్రాలకు వేరుగా ఆహార కార్పొరేషన్ల ప్రసక్తి ప్రస్తుతం లేదు

కేంద్ర మంత్రి షిండే ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 18 (యు ఎన్ ఐ)

రాష్ట్ర ప్రభుత్వాలు స్వంతంగా ఆహార ధాన్యాల కార్పొరేషన్లను ఏర్పాటు చేసే అవకాశం లేదని నేడు లోక్‌సభలో ఆహార వ్యవసాయ శాఖల సహాయ మంత్రి ఎ పి షిండే తెలిపారు

బాలకృష్ణ వెంకన్న నాయక్ వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ దేశ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా తిండి కరువుకు లోనవుతున్న ఈ తరుణం రాష్ట్రాలు ఆహార కార్పొరేషన్లు ఏర్పాటు చేసుకొనడానికి అంగీకరించే లేదని షిండే తెలిపారు

రాష్ట్రాలు స్వంతంగా ఆహార కార్పొరేషన్లు ఏర్పాటు చేసుకొనడానికి అదనంగా 210 కోట్ల పెట్టుబడి అవసరమని అందువల్ల ఈ కార్పొరేషన్ల స్థాపనకు ప్రస్తుత సమయం అనుకూలం కాదని ఆర్థిక మంత్రిత్వశాఖ సంప్రదించినదని ఆయన వివరించారు

భారత ఆహార ధాన్యాల కార్పొరేషన్లను ప్రస్తుతం నిర్వహిస్తున్న తీరు పట్ల రాష్ట్ర ప్రభుత్వాలు అసంతృప్తి చెందినట్లయితే తాము అనుకోవడం లేదని ఈ కార్పొరేషన్లకు అనుబంధంగా కొన్ని ఏర్పాట్లను చేయవలసి ఉందనడాన్ని షిండే అన్నారు

పశ్చిమ బెంగాల్, మధ్య ప్రదేశ్, గుజరాత్ బీహార్, ఉత్తర ప్రదేశ్‌లో ఆహార కార్పొరేషన్లు ఏర్పాటు చేసే ప్రతిపాదన గురించి కేంద్రంతో పాయాన్ని కోరాయని ఆహార ధాన్యాల కార్పొరేషన్ తట్టంలో కూడా రాష్ట్ర స్థాయిలో అనుబంధ సంస్థల ఏర్పాటుకు అవకాశం కలదని షిండే తెలిపారు

'అధికారుల నిరుత్సాహపరచ'

సీనియర్ కాంగ్రెస్ సభ్యుడు పి వెంకటసుబ్బయ్య ఆరోపణ

కర్నూల్, ఆగస్టు 18 (యు ఎన్ ఐ)

రాష్ట్రపతిపాలన విధించిన అనంతరం రాయలసీమ స్థాయిలోని ప్రభుత్వాధికారులు నిరంకుశ ప్రభువులవలె వ్యవహరిస్తున్నారని ప్రముఖ కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుడు పి వెంకట సుబ్బయ్య నిన్న ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

రాష్ట్రపతి పాలనకు సత్వరమే స్వస్తి చెప్పాలని అధికార సంస్థాగత ప్రజలు కోరుకున్నారని ఆయన అన్నారు అక్కొండు వెంకటరమణ ప్రభుత్వ పునరుద్ధరణ జరగాలనేది తన అభిప్రాయమని. విశాల నంత్వరలో రాష్ట్రపతి పాలన తొలగించాలని కేంద్రంకూడా అభిలషిస్తున్నదని ఆయన చెప్పారు

రాష్ట్ర సమస్య పరిష్కారానికి వివిధ రూపాలు పరిశీలనలో ఉన్నాయి ఇంట నగరాలను స్వేచ్ఛా మండలం ప్రకటించడము; ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమలను ప్రాంతీయ కమిటీలు లేదా అభివృద్ధి బోర్డులు ఏర్పాటు అనేదికూడా ఆ సూచనలలో ఉన్నాయని శ్రీ వెంకట సుబ్బయ్య చెప్పారు

ఖమ్మంలో 8 మంది తీవ్రవాదుల అరెస్టు

(ఆంధ్రభూమి విలేకరి)

ఖమ్మం, ఆగస్టు 18

నక్సలైట్లు, విప్లవ కమ్యూనిస్టు కమిటీల తీవ్రవాద కార్యకలాపాలు అధికంగా ఉన్న ప్రాంతాలలో ఖమ్మం పోలీసులు గత వారం రోజులు జరిపి ఎనిమిది మంది ప్రముఖ నక్సలైట్లు తీవ్రవాదులను అరెస్టు చేశారు ఎనిమిది తుపాకులు దొరికాయి. తీవ్రవాద సాహిత్యం కూడా స్వాధీనం చేసుకున్నారు

అశ్వారావుపేట, భూపతిపేట, బుగ్గ, బూపాలపల్లి మానికాక్షారం ప్రాంతాలలో తీవ్రవాద కార్యకలాపాలను పోలీసులు అరికట్టారు

గార్ల గ్రామంలో జరిగిన హత్య సందర్భంగా ఎడుగురు ముద్దాయిలపై చార్జిషీటు దాఖలు చేసారు

విద్యాశాఖ కార్యదర్శికి ఇంటర్ తప్పిన విద్యార్థుల విజ్ఞాపన

హైదరాబాద్ ఆగస్టు 18

ఇంటర్మీడియెట్ తప్పిన విద్యార్థుల కాఠిన్యతరణమిగా అధ్యయనం సి చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శి ఆర్ కృష్ణారావు నేడు విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎం వి రాజగోపాలన్‌ను కలుసుకుని ఇంటర్ పరీక్షలో తప్పిన విద్యార్థులకు 15 గ్రేస్ మార్కులు ఇవ్వాలని, 1వ తేదీలోగా ఈ విషయంలో నిర్ణయం తీసుకోవాలని, ఎం బి.బి యస్‌లో ప్రవేశానికి గడువు పొడిగించాలని లేని పక్షంలో ఆందోళన సాగిస్తామని తెల్పుతూ ఒక మెమొరాండం సమర్పించారు

ప్రధాని ఉద్బోధ

(3వ పేజీ తరువాయి)

యం జరుగకుండా జాగ్రత్తపడాలని అసెంబ్లీలో ఉద్బోధించారు

వారం రోజులలో ఢిల్లీలో స్వాతంత్ర్య యోధులు సభ్యులు రెండు వేల్ రెండుగా ఎన్నికలు జరుపుతామని తన విచారం వ్యక్తం చేశారు

మహబూబ్ హాలులో జరిగిన సదస్సుకు దేశమంతటనుండి స్వాతంత్ర్య యోధులు హాజరయ్యారు

పథకాలలోనికి వచ్చిన కొద్దిసేపటికే విద్యుత్ సరఫరా నిలిచిపోయింది ఎమర్జెన్సీ లైట్లు వేసారు బ్యాటరీలతో లౌడ్ స్పీకర్ పనిచేసింది పథకాల ప్రసంగం ప్రశాంతంగా సాగింది

బంగారం కంట్రోలు సవరణ బిల్లుకు పార్లమెంటు ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 18 (యు ఎన్ ఐ)

1973వ సంవత్సరపు బడ్జెట్ బంగారం కంట్రోలు కేంద్ర ఎక్సైజ్ సుంకపు సవరణ బిల్లును నేడు రాజ్యసభ ఆమోదించినది

ఇంతకుముందే లోక్ సభ ఆమోదం లభించిన ఈ బిల్లువల్ల బంగారం దొంగ రవాణా తదితర నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు గైకొనడానికి ప్రభుత్వానికి మరిన్ని అధికారాలు సంక్రమిస్తాయి దీని వల్ల నేరస్తులను కనీసం ఆరు మాసాలపాటు జైళ్ళలో పెట్టడానికి కూడా వీలున్నది

ఈ బిల్లుపై సభలో జరిగిన చర్చకు ఆర్థిక శాఖ సహాయ మంత్రి శ్రీ కె ఆర్. గణేశ్ సమాధానమిస్తూ, స్వర్ణకారుల సమస్యల నివారణకు ప్రభుత్వం చర్యలు గైకొంటుందని ఈ సందర్భంగా వారికి కొన్ని రాయితీలు ఇస్తుందని హామీఇచ్చారు

స్వర్ణకారులకు ఏదోరకమైన సౌకర్యాలు కల్పించాలని అంతకుముందు చర్చలలో పాల్గొన్న సభ్యులు ప్రభుత్వానికి సూచించారు

20 న తెలంగాణా జూనియర్ లెక్చరర్ల కోర్కెల ప్రకటనదినం

హైదరాబాద్ ఆగస్టు 18

తెలంగాణా జూనియర్ కళాశాలల ఉపాధ్యాయుల సంఘ కార్యవర్గం ఈ నెల 11 12 తేదీలలో హైదరాబాదులోని ఆలియా జూనియర్ కాలేజీలో సమావేశమై, జూనియర్ లెక్చరర్ల వివిధ సమస్యలపై సుదీర్ఘ చర్చ జరిపింది జూనియర్ లెక్చరర్ల సమస్యలవల్ల ప్రభుత్వం కనీసరసున్న నిరక్ష్య ధోరణిపట్ల సమావేశము తీవ్ర అసంతృప్తిని వెలిబుచ్చినది జూనియర్ లెక్చరర్ల వివిధ సమస్యలను తక్షణం పరిష్కరించవలసిన అవసరాన్ని ప్రభుత్వ దృష్టికి తెచ్చుటకు అనేక తీర్మానాలను ఆమోదించింది ఆగస్టు 20 వ తేదీన "కోర్కెల ప్రకటదినంగా" పరిగణించ వలసిందని జూనియర్ లెక్చరర్లను ఆదేశించినది

వారాలకి పెరిగి పోతున్నధరల పరిస్థితి పట్ల కార్యవర్గం తీవ్ర ఆందోళన ప్రకటిస్తూ నిత్యావసర వస్తువులను చౌక ధరలకు ప్రభుత్వోద్యోగులకు లభింపజేయవలసిన దిగా కోరుటకై నిర్ణయించినది

వ్యవసాయానికివాడే విద్యుచ్ఛక్తి రేటు హెచ్చింపుపై విమర్శ

యూనిట్ 8 పైసలకు తగ్గించాలని కిసాన్ సమాజ్ అభ్యర్థన

హైదరాబాద్ ఆగస్టు 18 (యు ఎన్ ఐ)

వ్యవసాయానికి వాడుకొనే విద్యుచ్ఛక్తి రేటును యూనిటుకు పన్నెండు పైసలకు బదులు పదహారుపైసలు చేయడంపై హైదరాబాద్ జిల్లా కిసాన్ సమాజ్ ప్రభుత్వానికి అక్షేపణ తెలిపినది ఉత్పత్తి పెంచడానికి వీలుగా విద్యుచ్ఛక్తి రేటును యూనిటు ఎనిమిది పైసలు చేయించాలని ఆ సంఘం కోరినది

ఈ సంఘం పథమ మహాపథకం రైతులు ధరలకు రైతులకు పథకాలలో ఎరువులను సరఫరా చేయాలని విత్తనం సేకరణ ధరను క్వింటాల్ 110రూపాయలు గోధుమ క్వింటాల్‌ధరను 105రూపాయలు చేయాలని కోరినది ఈ సభకు యజీ మంత్రి కె ప్రభాకరరెడ్డి అధ్యక్షత వహించారు

ఈ సభలో వ్యవసాయానికి వాడే విద్యుచ్ఛక్తి రేటును ఏకపక్షంగా ప్రభుత్వం పెంచడాన్ని విమర్శించినది

నిజామాబాద్ జిల్లాలో కంట్రోలు ధరకు ఎరువుల విక్రయం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్ ఆగస్టు 18

కంట్రోలు ధరలకు రెండు లక్షల రూపాయల విలువచేసే అమోనియం సల్ఫేట్ యూరియా ఎరువులను కంట్రోలు ధరలకు నిజామాబాద్ జిల్లా ఎరువుల వర్తకులు సమ్మతించినదని సమితి అధ్యక్ష కార్యదర్శులు డి చెంకటేశ్వరరావు చందర్ నేడు తెలిపారు మిలో మూడు లక్షల రూపాయల ఖరీదు చేసే ఎరువులను కూడా వారు కంట్రోలు ధరకు అమ్మించనున్నారు. ప్రభుత్వం ఇంకా ఈ నెల ఎరువుల కోటాను విడుదల చేయలేదని వారు తెలిపారు

సమస్యల పరిష్కారాన్ని కోరుతూ నిజామాబాద్‌లో స్వర్ణకారుల ఊరేగింపు

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, ఆగస్టు 18

తమ సమస్యలను తక్షణం పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఈ నెల 9న నిజామాబాద్ పట్టణ స్వర్ణకారులు పెద్ద ఊరేగింపు జరిపారు తరువాత వారు జిల్లా కలెక్టర్‌కు ఒక వినతిపత్రం సమర్పించారు

నగరంలో నేడు

అనుపమ కళా సమితి ఆధ్వర్యాన రవీంద్ర భారతి మినీ థియేటర్‌లో సాయంత్రం 6-30 గంటలకు సాంస్కృతిక కార్యక్రమం జరుగుతుంది

వాగ్గేయకార్ యూత్ ఆర్గనైజేషన్ సాంఘిక సాంస్కృతిక సంస్థలు, అమీర్‌పేటలో మహేశ్వరి పేరేడ్ గ్రౌండ్స్‌లో ఉదయం 9 గంటల నుండి జరుగుతాయి.

శ్రీశైలం ప్రాజెక్టువల్ల ముంపునకు గురయే గ్రామాలవారికి పునరావాసం

మహబూబ్‌నగర్ జిల్లాలో పదివేల హెక్టార్ల భూమి ఎంపిక

కర్నూలు ఆగస్టు 18 (యు ఎన్ ఐ)

శ్రీశైలం జలవిద్యుచ్ఛక్తి పాజెక్టు నిర్మాణంవల్ల ముంపునకు గురయే గ్రామాల ప్రజలకు పునరావాసం కల్పించే నిమిత్తం మహబూబ్‌నగర్ జిల్లా శాలకోట, కర్నూల్, మాదారం గ్రామాలలో పదివేల హెక్టారు భూమిని పునరావాస కమిటి ఎంపిక చేసింది

ఆ ప్రాజెక్టు నిర్మాణంవల్ల మహబూబ్‌నగర్ జిల్లాలో 62 గ్రామాలు, కర్నూలు జిల్లాలో 22 గ్రామాలు పూర్తిగా ముంపునకు గురి అవుతాయి

కర్నూలు జిల్లాలో ముంపునకు గురయే గ్రామాల ప్రజలకు పునరావాసం కల్పించే నిమిత్తం ఈ కమిటి ఇప్పటికే కర్నూలు జిల్లాలో 12,800 హెక్టారు భూమి ఎంపిక చేసింది

రేడియోను ప్రజోపయోగ సాధనంగా మార్చాలని ఎక్బోటే సూచన

(ఆంధ్రభూమి విలేకరి)

హైదరాబాద్ ఆగస్టు 18

మనదేశంలోని పదారు సాంస్కృతులలోకెల్ల అతిముఖ్యమైన రేడియో పత్రికా దేశాలతో పోల్చిచూస్తే అంతగా అభివృద్ధి చెందలేదని రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ గోపాలరావు ఎక్బోటే అభిప్రాయపడ్డారు

స్థానిక ఆకాశవాణి స్టాఫ్ ఆర్టిస్టుల సంఘం ప్రథమవార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా ప్రచురించిన సావనీర్‌ను మొన్న రాత్రి ఇక్కడ ఆవిష్కరించారు ఆయన ఈ అభిప్రాయం వ్యక్తంచేసారు బ్రాడ్‌కాస్టింగ్ పదతిపట్ల మన కళా విలువలు పెరిగాయి కళారంగంలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయని ఆయన అన్నారు

రేడియోను ప్రజాబాహుళ్యానికి ఉపయుక్తంగా మలచుకోవాలని శ్రీ ఎక్బోటే సూచించారు

ఆకాశవాణి స్టాఫ్ ఆర్టిస్టుల ఉద్యోగ పరిస్థితులను మెరుగుపరచడమే కాకుండా తమ కళాత్మకతకు పెంపొందించుకొనడానికి అవసరమైన అన్ని సౌకర్యాలను వారికి కల్పించాలని ప్రధాన వ్యాయమూరి కోరారు

రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ శ్రీ ఎ పుల్లారెడ్డి ఈ సందర్భంగా ఏర్పాటయినసరకు అధ్యక్షత వహించారు

సంఘ కార్యదర్శి శ్రీ కె చిరంజీవిరావు నివేదిక సమర్పిస్తూ స్టాఫ్‌ఆర్టిస్టులకు పింఛను పావిడెంట్ ఫండు, గ్రాట్యూటీవంటి సౌకర్యాలు కల్పించాలని పథకాన్ని అర్థించారు.

సావనీర్ సంపాదకుడు శ్రీ టి కృష్ణమోహనరావు తదితరులు ప్రసంగించారు

నిజామాబాద్‌లో విద్యుదాఘాతంవల్ల ముగ్గురి మృతి

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, ఆగస్టు 18

ఇటీవలఇక్కడ ఎల్లమ్మగుట్ట ప్రాంతంలో ఒక బావిలో పడిన బొక్కెన తీయబోయి బావికి దిగిన ముగ్గురు అన్నదమ్ముల విద్యుదాఘాతంవల్ల మరణించారు ఈసమాచారం అందిన పోలీసు అధికారులు ఫైరు సర్వీస్‌వారి సహాయంతో పరికరాలను అక్కడికి తీసుకువచ్చి బావినుండి మృతదేహాలను బయటకు తీశారు

కామారెడ్డి పేటకు సమీపాన ఒకవ్యక్తి పిడుగుపడి శరీరం కాలి మరణించారు ఆ గ్రామంలో ఒకఇంటిపైన పిడుగుపడగా ముగ్గురు స్త్రీలు మరణించారు

వ్యాపారసరళి

ఉస్మాన్‌గంజ్ ధరలు

మిర్చి శ్రీ కె అయ్యపిళ్లారావు అండ్ కంపెనీ

18-8-1973

తెల్ల కొన్నులు	146-00	160-00
పప్పు	117-00	120-00
పసుపు	440-00	500-00
కందులు	160-00	170-00
ఎర్ర కందులు		
దన్నవి	140-00	150-00
పిసలు	155-00	170-00
మినుములు	160-00	170-00
శనగలు	200-00	205-00
ఉలవలు	128-00	130-00
తెలుపు	145-00	200-00
పుట్టలు	114-00	116-00
తిదలు	112-00	118-00
పక్కకొన్నులు	116-00	117-00
మిర్చి	280-00	400-00
ఎండుపండు	350-00	415-00
ఎర్రగడ్డ	150-00	305-00
ఉలిగడ్డ	70-00	88-00
కుసుమలు	250-00	251-00
నువ్వులు	400-00	540-00
ఆముదాలు	250-00	251-00
పెద్ద కందిపప్పు	235-00	240-00
చిన్న కందిపప్పు	416-00	430-00
పెసరపప్పు	245-00	248-00
పెసలపప్పు	260-00	278-00
శనగపప్పు	222-00	223-00
పిచ్చపప్పు	200-00	220-00
ధనియాలు	215-00	225-00
ఇలాతికాయ	800-00	850-00

నేడు జంటనగరాల ట్రేడ్‌యూనియన్ల సమావేశం

హైదరాబాద్, ఆగస్టు 18

గాంధీభవన్‌లో రేపు సాయంత్రం 5-30 గంటలకు ఐ ఎన్ టి యు సికి అనుబంధంగల జంటనగరాలలోని ట్రేడ్‌యూనియన్ల సమావేశం జరుగుతుంది మాజీ కార్మిక మంత్రి టి అంజయ్య ప్రధాన అతిథిగా పాల్గొంటారు ఈ సమావేశంలో రాష్ట్ర ఐ ఎన్ టి యు సి వర్కింగ్ ప్రెసిడెంట్ వి వెంకటస్వామి కార్యదర్శి మహ్మద్ ఖాన్, కోశాధికారి ఎస్ వి సత్యనారాయణ, ఎస్ ఆర్ మల్లి బాల్‌రాజ్ పాండు, మొదలగువారు పాల్గొంటారు అధికధరలు అదుపుచేయకపోవడం గవర్నర్‌కు విజ్ఞాపన పత్రం అందజేసే విషయం ఎస్ ఆర్.టి.టి ఆర్ టి ఎ గుర్తు తక్కువధరకు యాజమాన్యాన్ని కార్మికులను ఇవ్వడం మొదలగు అంశాలు ఈ సమావేశంలో చర్చించబడతాయి

'ప్రావిడెంట్ ఫండ్ చట్టం సవరణ బిల్లు లోప భూయిష్టం'

పలువురు పార్లమెంటు సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ ఆగస్టు 18 (యు ఎన్ ఐ)

ప్రావిడెంట్ ఫండ్‌కు ఉద్యోగులు చెల్లించే మొత్తాలను యజమానులు దుర్వినియోగం చేయకుండా నిరోధించేందుకు, ప్రభుత్వం ప్రతిపాదించిన ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ సవరణ బిల్లులోని అంశాలు సరిపోవని కాంగ్రెస్ వాదులతోసహా అనేకమంది పార్లమెంటు సభ్యులు లోక్‌సభలో అన్నారు

బిల్లులో అనేక లోపాలున్నాయని విదేశాల యజమానులు శిక్షలను తప్పించుకోడానికి అవకాశం ఉన్నదని వారు అన్నారు. అయితే యజమానులు చెల్లిస్తున్న కొన్ని అక్రమ చర్యలు నిరోధానికి ఈబిల్లు పనికి వస్తుందని వారు అన్నారు

1972 సంవత్సరం అంతానాటికి గత పది సంవత్సరాలలోను ప్రావిడెంట్‌ఫండ్‌కు ఉద్యోగులు తెలిపిన మొత్తం నుండి యజమానులు నిధికి జమకట్టని సొమ్ము 20 కోటి 65 లక్షల మేర ఉన్నదని బిల్లును ప్రతిపాదించిన కేంద్ర కార్మిక మంత్రి శ్రీ కె. వి రఘుమారారెడ్డి అన్నారు

ఇటువంటి పాల్పడిన యజమానులకు తీవ్ర శిక్ష విధించాలని లోక్‌సభకు చెందిన కార్మిక లేబర్ కమిషన్ అంచనాల సంఘం సిఫార్సు చేసినటుఅయినప్పటికీ చర్యలకు పాల్పడిన వారికి కఠిన శిక్ష విధించేందుకు ఈ బిల్లు అవకాశం కల్పిస్తున్నదనీ ఆయన అన్నారు

'ప్రావిడెంట్ ఫండ్ చట్టం సవరణ బిల్లు లోప భూయిష్టం'

పలువురు పార్లమెంటు సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ ఆగస్టు 18 (యు ఎన్ ఐ)

ప్రావిడెంట్ ఫండ్‌కు ఉద్యోగులు చెల్లించే మొత్తాలను యజమానులు దుర్వినియోగం చేయకుండా నిరోధించేందుకు, ప్రభుత్వం ప్రతిపాదించిన ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ సవరణ బిల్లులోని అంశాలు సరిపోవని కాంగ్రెస్ వాదులతోసహా అనేకమంది పార్లమెంటు సభ్యులు లోక్‌సభలో అన్నారు

బిల్లులో అనేక లోపాలున్నాయని విదేశాల యజమానులు శిక్షలను తప్పించుకోడానికి అవకాశం ఉన్నదని వారు అన్నారు. అయితే యజమానులు చేసున్న కొన్ని అక్రమ చర్యలు నిరోధానికి ఈబిల్లు పనికి వస్తుందని వారు అన్నారు

1972 సంవత్సరం అంతానాటికి గత పది సంవత్సరాలలోను ప్రావిడెంట్‌ఫండ్‌కు ఉద్యోగులు తెలిపిన మొత్తం నుండి యజమానులు నిధికి జమకట్టని సొమ్ము 20 కోటి 65 లక్షల మేర ఉన్నదని బిల్లును ప్రతిపాదించిన కేంద్ర కార్మిక మంత్రి శ్రీ కె. వి రఘుమారారెడ్డి అన్నారు

ఇటువంటి పాల్పడిన యజమానులకు తీవ్ర శిక్ష విధించాలని లోక్‌సభకు చెందిన కార్మిక లేబర్ కమిషన్ అంచనాల సంఘం సిఫార్సు చేసినటుఅయినప్పటికీ చర్యలకు పాల్పడిన వారికి కఠిన శిక్ష విధించేందుకు ఈ బిల్లు అవకాశం కల్పిస్తున్నదనీ ఆయన అన్నారు

భార్య ఆత్మహత్యకు దారితీసిన భర్త సినిమా మోజు

కడప ఆగస్టు 18 (పి టి ఐ)

సినిమాపిచ్చి భర్త మోజు మూడు సంవత్సరాల కొడుకును వీడు వేలం కూతురును తీసుకొని భార్య ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైంది ఈ సంఘటన గత బుధవారం ఇక్కడికి ఐదు కిలోమీటర్ల దూరంలోఉన్న పోలూరి పల్లిలో జరిగినది

ఆత్మహత్య చేసుకున్న గృహిణి పేరు కొండమ్మ (30) భర్త తాను వద్దన్నా వినక సినిమాకు వెళ్ళినందున కినిసి తన కొడుకును కూతురును తీసుకొని బావిలోకి పాణత్యాగం చేసుకున్నది

పోలీసులు కేసు దర్యాప్తు చేసున్నారు

ఎరువులకల్తీనిరోధానికి కఠిన చర్యలు

రాజ్యసభల

బహిరంగ వేలం

హైదరాబాద్, టోలిచౌకీలోని శ్రీమతి ఇందిరాబాయి నుండి ఇన్‌కంటాక్స్ బాకీలు రు: 1,40,166 మరియు ఎద్ది ఇతర ఖర్చులు రాబట్టుకొనుటకు హైదరాబాద్ టాక్స్ రికవరీ ఆఫీసర్ కార్యాలయం; టాక్స్ రికవరీ ఇన్‌స్పెక్టర్, శ్రీ సి హెచ్ ఎ. శంకరయ్యచే ఇచ్చిన ఆదేశంలో 28-8-1973 తేదీ ఉదయం 11-00గంటలకు బహిరంగ వేలంలో, హైదరాబాద్ హుమాయత్‌నగర్‌లోని నెం: 3-6-168 ఇందిరా అమ్మ ఇరుకు. అమ్మకం పూర్తయిన వెంటనే పాట పాటలో 25% అక్కడే చెల్లించి మిగతా సైకం అమ్మకం తేదీ నుండి 15రోజులలోపు శెల్లి చవలెను ఏదైనా ఇతర సమాచారంకై అమ్మకం నియమనిబంధనలు యీ కార్యాలయం నుండి పొందవచ్చును లేదా ఇం పైన అంటించిన. యీ కార్యాలయం నోటీసుబోర్డుపైన అంటించిన అమ్మకం పాత్ర మేషన్ నోటీసులో చూచుకోవచ్చును

ఆర్. భాస్కర్‌రావు
టాక్స్ రికవరీ ఆఫీసర్- III
ఇన్‌కంటాక్స్ డిపార్టుమెంట్
హైదరాబాద్



గ్లైకోడిన్ వలె దగ్గులను కొట్టిపడవేయగల గృహవైద్యం మరొకటి లేదు. దగ్గులను 4 స్థలాలలో — అనగా మెదడు, గొంతు, రొమ్ము, ఊపిరితిత్తులలో — ఎదుర్కొని సంపూర్ణ ఉపశమనాన్ని యిస్తుంది. • ఇది త్వరగా పని చేస్తుంది • రుచికి మధురం • మరియు పొదుపు. గ్లైకోడిన్ — లక్షలాది ప్రజలు 40 ఏళ్లుగా నమ్ముకొన్నది

Alembic

everest/617a/ACW tl



మిరపకు వచ్చే ముడుత, కాయ దొలిచే పురుగు ఇతర అన్ని చీడలను గొప్పగా నివారిస్తుంది. లెబేసిడ్ ముడుత తెగులే ముఖ్యం అయితే తప్పక ఎక్కువ కాలం రక్షణ యిస్తుంది.

మెటాసిస్టాక్స్
మిరపకు వచ్చే అన్ని చీడలపైనా ఎక్కువ కాలం బాగా మందు పనిచెయ్యాలంటే వాడండి.

డిప్టెరెక్స్‌డస్ట్
ఎల్లప్పుడూ లెబేసిడ్, మెటాసిస్టాక్స్, డిప్టెరెక్స్‌డస్ట్ ప్యాకెట్‌ల సూచనల ప్రకారం వాడండి.

మిరప పండించే వ్యవసాయదారులు
ఎక్కువ మిరప పంట కొరకు సరియైన సమయంలో వాడుతారు.

BAYER నాణ్యతగల బేయర్ కెమిసంహారక మందులు

హైకోకు నాలుగున్నర లక్షలు లాభం

హైదరాబాద్ ఆగస్టు 18

నగరంలోని హెచ్ హైదరాబాద్ చేనేత సహకార సంఘం) సర్వసభ్య సమావేశం ఈ నెల 11న శ్రీ బి శ్రీరాములు అధ్యక్షతన జరిగింది.

ఆంధ్ర ప్రాంతంలోని ఆందోళన, విశాఖపట్నంలోని హెచ్ యిబ్బందులవల్ల కారణంగా 4లక్షల మేరకు నష్టం వచ్చినప్పటికి 1972-73 సంవత్సరంలో ఒకకోటి 45లక్షల మేరకు చేనేతవస్త్రాలు అమ్మకం జరిగిందనీ మొత్తంమీదబాలుగున్నర లక్షలు లాభం వచ్చిందనీ ఆయన పత్రికా విలేకరులకు తెలిపారు

హెచ్ సిబ్బందికి జీతాలు పెంచేగుకు పెంచడమేకాక కరువు భత్యం కూడా 25 రూపాయలు పెంచామని కూడా ఆయన చెప్పారు

నూలు ధరల పెరుగుదలను అరికట్టడానికి హెచ్ సంస్థ వ్యవస్థాపకుడైన శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ కృషి ఫలితంగా ప్రభుత్వం నూలుపై కంట్రోళ్ళు విధించి తక్కువ ధరకు చేనేత కార్మికులకు నూలు లభించే అవకాశం కలిగిందని ఆయన చెప్పారు

కరీంనగర్‌లో 'ఇదేమిటి' నాటిక ప్రదర్శన

కరీంనగర్, ఆగస్టు 18

కరీంనగర్‌లో ఇటీవల శ్రీ రాజరాజేశ్వర కళానికేతన్ ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ పరిషత్ గృహ సహాయార్థం 'ఇదేమిటి' నాటకాన్ని ప్రదర్శించారు. మునిసిపల్ చైర్మన్ శ్రీ జె ఆర్. గోపాలరావు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు

దక్షిణాఫ్రికా, రొడీషియాలలో ఆఫ్రికన్ల పాలన ఏర్పాటుకు కామన్వెల్త్ దేశాలతో డ్రామాటు

అటావా సమావేశానంతరం సంయుక్త ప్రకటనలో వివరణ

అటావా ఆగస్టు 18 (రాయిటర్)

యూరప్ ఉమ్మడి మార్కెట్ దేశాలతో వర్తమాన దేశాలు జరుపబోయే చర్చలు, అవగాహనతో బాటిన సమర్థవంతమైన వాణిజ్య ఒప్పందాల ఏర్పాట్లకు దారి తీయగలవని కామన్వెల్త్ ప్రధానులనుద్దేశించి అభిప్రాయం వెలిబుచ్చినది

తొమ్మిది రోజుల సమావేశాల అనంతరం మొన్న జారీ చేసిన సంయుక్త ప్రకటనలో అలా పేర్కొన్నారు యూరప్ ఉమ్మడి మార్కెట్‌లోని తొమ్మిది దేశాలతో కామన్వెల్త్‌లోని వర్తమాన దేశాల సంబంధాలు సంతృప్తికరమైన హోదాలో శాశ్వత పాతిపదికపై కొనసాగాలంటే మీరితో మేమూ అంతే అవే వెలిగి చెలదని పునరుద్ఘాటించారు

సెప్టెంబర్‌లో బ్రస్సెల్స్‌లో జరిగే గాట్ వాణిజ్య చర్చలలో పరస్పర వాణిజ్య విధానాలు అవకాశాలు కల్పించగలవని, వర్తమాన దేశాలకు రాయితీలు లభించగలవని అభిప్రాయం వెలిబుచ్చారు

కామన్వెల్త్ దేశాలకు వాణిజ్య విషయాలలో ప్రాధాన్యతలు ఇవ్వడమనే పద్ధతి వల్ల తప్పనిసరిగా లాభాలు ఉన్నాయని శిఖరాగ్ర సమావేశం గుర్తించినది

అంతర్జాతీయ ద్రవ్యనిధి ఏర్పాటుచేసిన 20 దేశాల సంఘం ద్రవ్య సంస్కరణల పనియందు సాధించిన పురోగతిని సమావేశంలో సమీక్షించారు

సాధ్యమైనంత త్వరలో సుస్థిరమైన మారిన ద్రవ్యవ్యవస్థను రూపొందించవలసిన అవసరాన్ని కామన్వెల్త్ ప్రధానులు గుర్తించారు

రొడీషియాలోని పరిస్థితిపట్ల అత్యధిక పరిష్కారం కుదరకపోవడంపట్ల ఆందోళన వ్యక్తపరిచారు రొడీషియాలో అత్యధిక సంఖ్యాకుల పాలన పరిశీలించబడాలని శాంతియుత పరిష్కార సాధనలో కామన్వెల్త్ దేశాలు దోహదం చేయాలని నిర్ణయించారు.

దక్షిణాఫ్రికాలో జాతి విచక్షణ విధానపట్ల అల్పసంఖ్యాక శ్వేతజాతి పాలన పట్ల వ్యతిరేకత వ్యక్తంచేశారు మానవ హక్కుల పరిరక్షణకు దోహదం చేయాలని ప్రపంచ దేశాలకు విజ్ఞప్తి చేసారు

కామన్వెల్త్ నాయకుల నేటి సమావేశం రెండేళ్ళ కాలంలో జమైకాలో జరిగే నెక్సట్ సమావేశానికి ముందు జరుగుతుంది

